# వరుడు కావలెను!

రచన :

= శ్రీ సి. ఎచ్. సోమలింగం =



అర్ధ రాత్రి పది గంటలయింది...రూములో మెర్క్యూరీ లైటు దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. ఆ దీపం చుట్టూ పురుగులు ముసురుకుంటున్నాయి. పైన సీలింగ్ ఫాన్ గిర్రున తిరుగుతోంది. దాని తాలూకు చల్లని గాలి, గదిలో అన్ని దిక్కులకూ వ్యాపిస్తోంది...

ఆ గదిలో ఆరుగురు కాలేజీ మిత్రులు వుంటున్నారు. వారందరికీ నాయకుడు అనదగినవాడు విశ్వనాథం. ముద్దుకోసం, అందరూ అతన్ని 'విశ్వం' అని పిలుస్తారు. మిగతావారికన్నా, వయసులోనూ, ఎత్తులోనూ, చదువులోనూ, ఆటలోనూ, అతనొక్కడే పెద్దవాడు.

'ఈజీచేర్'లో పడుకొని నోట్సు చదువుకుంటున్నాడు విశ్వం...టైమెంత? ... అడిగాడు కిష్టిగాడు అకస్మాత్తుగా.

'అందరూ, తలెత్తి, అతనివైపు చూసి, నిర్లక్ష్యంగా, తమ చదువులో మునిగిపోయారు.'

పది!...అన్నాడు. అందరికీ, లేనపుడు తలో బేడా-పావలా, అప్పులిచ్చే అప్పారావు-జేబీలోనుండి రిష్టువాచీ బైటకు తీసి చూసి;...

బేష్!...బేష్!!...అరగినంతపని చేసాడు కిష్టిగాడు; ఉరఫ్ క్రిష్టారావు.

వాట్!...అన్నాడు నరసింహారావు. లేచి నిలబడి, నరసింహావతారం దాలుస్తూ;...

అబ్బే!...ఏంలేదులేరా! నాన్చాడు కిష్టిగాడు.

మరి, టైమెందు కడిగావు. ఎదురు ప్రశ్న వేసాడు నరశింహం.

ఏంటో మరి!...వంత పాడాడు, అప్పారావు.

ఛ...ఛ...ఛ...గుడ్ అనరా గుడ్డు- అపుడే, వారివద్దకు చేరిన 'మద్దిలపాడు' మధుసూధనం. పాపం! అతను సొంతూరికి, దూరం అయిపోయాననే బెంగతో శాబోలు...కోపం వచ్చింది కిష్టిగాడికి. గుడ్డట...గుడ్డు. ఏంటిరా! గుడ్లు త్రాగి, తెగ బలిసి, దున్నపోతులా వుంది చాలక...అరిచాడు కిష్టిగాడు.

ఉష్! ఏమిటిరా ఈ గోల. విసుక్కున్నాడు విశ్వం...అరేయ్ కిష్టి!... ఆ పది గంటలూ ఎందుకో చెప్పాలి. లేకపోతే తెలుసుగదూ!... అని పిడికిలి బిగించాడు.

అంతవరకు మూల కూర్చుని, ఓ డిటెక్టివ్ నవల చదువుతున్న, శాండో శ్యామలరావు ...ఝుఢిసిపోయాడు క్రిష్టిగాడు.

అబ్బే!...ఏంలేదురా! ... మనమంతా ఇక్కడే వున్నాం కానీ, మనలో ఎవరూ భజరంగంగాడి గురించి. ఆలోచించనే లేదురా!...ఇంతరాత్రివరకూ, వాడెక్కడ ప్రేమ గీతాలు ఆలపిస్తున్నాడోమరి;అన్నాడు, మూతి వంకరగాపెట్టి, ఓరకంట అందరినీ చూస్తూ;...

అందరూ, ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకున్నారు...నీ, అసాధ్యం కూలా! చంపావు పోరా!! ... ఒక్క తోపు తోసాడు వాడిని, శ్యామలరావు.

ఆ(...యింకెక్కడుంటాడు. వాడి ప్రియురాలి యింటిచుట్టు పక్కలోనో, లేక, ఆ తుప్పలో, ఈ డొంకలో పట్టివుంటాడు



అన్నాడు నరశింహం ... కోపంతో చేతులు వూపుతూ!...తన క్లాస్ మేటు అరుంధతి తన వైపు కన్నెత్తి చూడలేదనే కోపంతో.

అవున్రోయ్! ... వాడిమాటే మరచిపోయాము సుమా! ఇంకెక్కడికి ... ఆ అరుంధతితో, ఏ సినిమాకో చెక్కేసి వుంటాడు... అన్నాడు అప్పారావు ... తనకంతా తెలుసన్నట్లు.

విశ్వానికి చిరాకు ఎక్కువయింది. అబ్బ! ఆపండిరా మీ గోల ... వాడెలాపోతే మన కెందుకురా!...యిప్పటికే పదకొండయింది. యిక నిద్రపోండిరా బాబూ!! అంటూ లేచాడు.

వాడిమాట ఎవరూ కాదనలేదు ... మరి కొంతసేపటికి ఆ గదిలో నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది ... కానీ, శ్యామలరావు డిటెక్టివ్ నవల చదవడంలో లీనమయిపోయాడు... క్షణాలు నిశ్శబ్దంగా దొర్లిపోతున్నాయి!

ఇంతలో తలుపు చప్పుడయింది!!

మంచి సస్పెన్సులోవున్న శ్యామలరావు ఉలిక్కిపడ్డాడు ... మిత్రులవైపు చూసాడు. పుస్తకాలు గుండెలమీద పెట్టుకుని జోగుతున్నారు—

'ఎవరు?'...అడిగాడు శ్యామలరావు.

కానీ, సమాధానం రాలేదు ... చప్పుడు మాత్రం అయింది.

కూర్చున్న చోటునుండి లేచాడు. ఎవడో దొంగ వెధవ అయివుంటాడని అనుమానపడినాడు. మూల జారబడివున్న దుడ్డుకర్ర తీసాడు. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ, కిష్టిగాడివైపు వెళ్ళి, వాడిని లేపాడు.

ఉలిక్కిపడిలేచి అరవబోయాడు క్రిష్ణారావు. వెంటనే వాడి నోరు నొక్కేసి, చెవిలో అసలు వార్త నెమ్మదిగా చెప్పాడు. అందరినీ, నిశ్శబ్దంగా లేపాడు క్రిష్ణారావు, అలా తలుపు కొడుతున్నది, ఎవరో దొంగ వెధవ అని అందరూ నిశ్చయించుకున్నారు.

నలుగురూ కూడబలుక్కుని, దీపం ఆర్పేసి, పెద్ద దుప్పటీ ఒకటి పట్టుకుని తలుపు దగ్గరకు నడిచాడు చప్పుడుకాకుండా. అక

---

(29వ పేజీ తరువాయి)

ఏదయినా తప్పుచేసివుంటే నన్ను క్షమిస్తారని ఆసిస్తున్నాను.

ఇట్లు
మీ పాదదాసి,
విమల.

జాబు చదివిన మూర్తి కళ్ళనుండి అశ్రువులు రాలాయి. రఘు నన్ను క్షమించరా··· అగ్నిలాంటి ఇల్లాలిని చదువుకున్నవాడయిన నేనుగూడా లోకులమాదిరే అపార్థం చేసుకున్నాను. ఆ విషయం చెప్పడానికే ఇక్కడికి వచ్చాను.

ఒరేయ్ బ్రదర్ పదరా వెళ్దాం, వెంటనే మా చెల్లాయి విమల వద్దకు వెళ్ళి ఆమెతో నేపడ్డ పొరపాటును చెప్పి పశ్చాత్తాప పొందంది నాకు సంతోషమే లేదు, పదరైలుకు టయమయింది. పదరా ఇదంతా నా హృదయ దౌర్బల్యం···అలాగా అపార్థంచేసుకొన్నాను. పదరా తొందరగా అంటు మిత్రులిద్దరు స్టేషనువైపు బయలుదేరారు. ఇలాంటి అపార్థాలతో ఎంతమంది సతమతమవుతున్నారో దేవునికే తెలియాలి!!

స్మార్టుగా తలుపు గెడ తీసాడు నరశింహం. అవతలవున్న ఆకారం, లోపలికి పడీ పడగానే, దుప్పటి మొహాన్న కప్పేసి, గట్టిగా చుట్టేశాడు శ్యామలరావు.

అప్పారావు లైటు వెలిగించాడు ... నరశింహం డ్రాయరులోవున్న మొలతాడు తీసి, కాళ్ళు, చేతులు కట్టేశాడు. దుప్పటి కప్పివేసి వుండటంవలన, ఆ ఆకారాన్ని ఎవరూ పోల్చుకోలేదు.

'ఆకారాన్ని కట్టేసి, చేతులు దులుపుకుని, దొంగ వెధవ! ... యింట్లో వున్నవి దోచుకుని పోదామనుకున్నావా?...రాస్కెల్!... అంటూ, నడ్డిమీద, పిడికిలితో ఒక్క చరుపు చరిచాడు నరశింహం ... బాబోయ్! ... చంపేస్తున్నార్రోయ్!! అరిచాడు. ముసుగులోవున్న మనిషి.. ముసుగు వుండటంవలన, మాట సరిగా బైటపడలేదు.

ఒరేయ్!...నేనురా! భ...భ...భ...

భ...నోర్మూయ! దొంగ వెధవా!! పట్టుకపోవడానికి ఏం వున్నాయిరా, మాదగ్గర... సరిగా మాడుమీద మొట్టికాయ వేసాడు శ్యామలరావు.

అమ్మోయ్!...చంపకండిరా... నేనురా! ...భజ...భజ...అని అరవబోయాడు.

మధుసూధనం, ''ఫెడీ'' మని తన్నాడు నడ్డిమీద...

ఆకారం కిక్కురుమనలేదు ఒక క్షణం వరకూ...

అరేయ! చచ్చాడేమోరా! ... ఎందుకయినా మంచిది...కట్లు వూడదీసి, కర్ర పట్టుకుని సిద్ధంగా వుండి, కట్లు వూడదీయండి ...అన్నాడు విశ్వం.

కట్లు వూడదీసి, దూరంగా నిలబడినాడు అప్పారావు.

కట్లు విప్పగానే, ముసుగు విదిలించుకుని, విశ్వాన్ని చుట్టేసి, బావురు వుంది, ఆకారం.

కాఘలిపోయాడు క్రిష్ణారావు...

అందరూ, వాడిని చూసి, ఆశ్చర్యపోయారు.. ఓరినీ...చవటన్నర చచ్చువెధవా! ...నువ్వని ముందే చెప్పుకోవురా!!...లేకపోతే శరీరం పిండిచేసిరోద్దు అన్నాడు... శ్యామలరావు. చేతిలో కర్రను అవతల పడేస్తూ...నిజంగా ఏడిచినంతపని చేసాడు భజరంగం.

యింతసేపూ దెబ్బలు తిన్నందుకు సానుభూతిగా ఫ్లాస్కులో కాఫీ తీసి యిచ్చాడు అప్పారావు.

కాఫీ కాస్తా, పొట్టలో పడగానే కొంచెం ధైర్యం చిక్కింది భజరంగానికి...ఏమోరా! ...మీరు యిలా నా ఒళ్ళు హూనంచేస్తారని కలగన్నానా!! ఆ డిటెక్టివ్ వెధవ ఆలోచనకీ యింతపని చేస్తున్నాయి ... ఆ డిటెక్టివ్ పుస్తకాలు చదవొద్దని ఎంత మొత్తుకున్నా వినదుగదా! ... ఖర్మ!! అన్నాడు శ్యామలరావు వైపు చూస్తూ;...

తేలికగా నవ్వేశాడు శ్యామలరావు··· అరేయి!···భజరంగా!! ఆ టైములో నువ్వు వస్తున్నావని కలగన్నానా ఏమిటిరా! అన్నాడు నవ్వుతూ···

అదిసరే కానీ, ··· ఆ చర్చ ఇంతటితో ఆపండిరా!···అని, భజరంగం వైపు తిరిగి, ఏమిటిరా!···ఇంతరాత్రివరకూ, ఎక్కడ దేవులాడుతున్నావురా!!···అని అడిగాడు విశ్వం.

ఫష్టు-షో ··· సినిమాకి వెళ్ళాను. అవును

గాసీ. ఓ మంచి వార్త... మరచిపోయానురా! ...అంటూ, - ఫేంటు జేబీలోనుండి, పాతిక మడతలు పెట్టిన వార్తా పత్రిక బైటకు తీసి చూపించాడు.

మిగిలినవారంతా, 'అదేమిటా' యని గుమికూడారు...అందులో;...

వరుడు కావలెను. రెండు పదులు వయసు గల; బి. ఎ. చదివిన యువతికి, అందగాడు; బి. ఎ. చదివి నెలకు 300/-రూ. సంపాదన గల వరుడు కావలెను.

షరా :- 'ఏ వర్ణస్థుడైననూ పరవాలేదు.' అని, పేపరులో నాల్గవ కాలం దిగువన బాక్సు కట్టిన ప్రకటన వుంది. అది చూసి, మిత్రులందరూ ఆశ్చర్యపోయారు.

'ఓరిసీ! ... నీ యిల్లు పీకి పందిరెయ్యా! మాకు తెలియకుండానే యింత తతంగం జరిపావా!...ఇంతకీ అప్లికేషనూ, నీ ఫోటోకూడ పంపినావుట్రా' అడిగాడు విశ్వం.

మూతి మూడు వంకలు పెట్టి, చిరునవ్వుతో, ఓ యస్! అంతా అయిపోయింది. ఇంక అక్కడనుండి యింటర్వ్యూ కార్డు రావడవేం కథా కమామీషూ! ... అన్నాడు భజరంగం.

ఉద్ధరించావురా! చిట్టి నాయనా!! అది సరే...ఇక నిద్రపొండిరా! మిగిలినవి రేపు... అని ఆవులిస్తూ లేచాడు విశ్వం.

అందరూ లేచారు నిద్రపోవడానికి... మెర్క్యురీ లైటు ఆర్పివేసి, బెడ్ లాంపు వెలిగించాడు.

మరి కొంతసేపటికి యథాప్రకారంగా నిద్రాదేవత వారిని కౌగిలించుకుంది.

పెద్దాసుపత్రి టవర్ క్లాక్ ఠంగ్...ఠంగ్ మని రెండు గంటలు కొట్టింది.

సరిగ్గా ఆ టైములో భజరంగం 'కెవ్వ్' మని అరవటంతో నిద్రాభంగమయి అందరూ తృళ్ళిపడి లేచారు.

వద్దు...వద్దు...నాకీ పెళ్ళి వద్దు. బాబోయ్ ...అది దెయ్యంలా వుంది. అని పలకరిస్తూ, నిద్రలోనే చేతులు వూపుతున్నాడు భజరంగం.

అరేయ్! ... ఏమయిందిరా!! ... వాడి చెయ్యి పుచ్చుకుని అడిగాడు శ్యామలరావు.

వదలండి; నేనీపెళ్ళి చేసుకోను ... మీ ఇంటర్వ్యూ నాకొద్దు. అన్నాడు కొంచెం బిగ్గరగా...

ఇలాకాదని వాడి ముక్కు రెండు వేళ్ళతోనూ పట్టి, వదిలాడు అప్పారావు. క్షణం వూపిరి అందక తృళ్ళిపడి లేచాడు భజరంగం.

తనచుట్టూ వున్నవారిని చూసి, ఏమిటిరా!...ఏం జరిగిందీ!! అని తాపీగా అడిగాడు, లేచి కూర్చుంటూ...

జరిగింది అంతా చెప్పాడు విశ్వం.

భళ్ళున నవ్వేసాడు భజరంగం...అదంతా ఓ కల. కలలో వధువు ఎంత నల్లగా కనిపించిందో; వాస్తవంలో మల్లెపువ్వులా తెల్లగా వుంటుంది ఆ వధువు...అంతే ... పోయి నిద్రపొండిరా!...అన్నాడు భజరంగం.

మిత్రులందరూ ఆశ్చర్యంతో కనుగ్రుడ్లు పెద్దవిచేసి, చూసారు వాడివైపు ... అప్పుడే ముసుగు మీదకు లాక్కుంటున్నాడు ... ఓరి, నీ తెలివి దొంగలెత్తుకపోనూ!...అసాధ్యుడవేరా!...అని నిద్రకు వుపక్రమించారు.

టేబిలుమీద, లైటుక్రిందవున్న పేపరు మీద 'వరుడు కావలెను' అన్న అక్షరాలు వాళ్ళ తెలివిని వెక్కిరిస్తున్నట్లు కనిపించాయి.

[చిననాటి ముచ్చట ఆధారంగా.]